క్లుప్తంగా

25న ఖమ్మంలో బైక్ ర్యాలీ

మధిర: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కాంట్రాక్టు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఖమ్మంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకుడు గుర్రం శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు మధిరలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశాక ఆయన మాట్లాడుతూ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. కాగా, సబ్ ట్రెజరీ కార్యాలయంలో కరపత్రాలను కార్యాలయ అధికారి పి.వెంకటేశ్వర్లు విడుదల చేశారు.

ఎన్డీ ఆవిర్భావ దినోత్సవం

కొణిజర్ల: న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కొణిజర్లలో పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. పార్టీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసిం పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ పేదలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాడాలని సూచించారు. నాయకులు గుగులోత్ రాంబాబు, బానోత్ కిషన్, పఠాన్ ఖాసీమ్ ఖాన్, ఆంగోత్ బాషా, చల్లా ఉపేందర్, భూక్యా శంకర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు..

తల్లాడ: తాలు, తేమ పేరిట రైతులకు ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తల్లాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించాక నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, దుండేటి వీరారెడ్డి మాట్లాడారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపిస్తే క్వింటాకు నాలుగు కేజీలు తరుగు తీస్తున్నారని తెలిపారు. ఈ విషయమై అధికారులు దృష్టి సారించాలన్నారు. వివిధ పార్టీల నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, మోహన్‌రావు, కూచిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో మేలైన పాల దిగుబడి

మధిర: వేసవిలో పాల దిగుబడి తగ్గకుండా పాడి రైతులు జాగ్రత్తలు పాటించాలని పశు వైద్యశాఖ ఉద్యోగి కిరణ్ సూచించారు. మండలంలోని మాటూరుపేట, ఖమ్మంపాడుల్లో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశాక ఆయన మాట్లాడారు. పచ్చిమేత, తగినంత నీరు అందుబాటులో ఉంచడమే కాక పశువులకు నీడ కల్పిస్తే పాల దిగుబడిలో తేడా రాదని తెలిపారు. గోపాలమిత్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

బోనకల్: ఈనెల 25నుంచి 27వ తేదీ వరకు జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకుడు వల్లంకొండ సుశాంత్ కోరారు. బోనకల్‌లో మంగళవారం ఆయన సభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, గుగులోతు నరేష్, గార్లపాటి రమేష్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఎర్రుపాలెం: పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం దరి చేరుతుందని ఐసీడీఎస్ మధిర సీడీపీఓ బాలత్రిపురసుందరి తెలిపారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో బాలింతలు, గర్భిణులకు మంగళవారం ఏర్పాటుచేసిన సదస్సులో పోషకాహారం ఆవశ్యకతను వివరించాక సీమంతం చేశారు. ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు, ఉద్యోగులు జి.కృష్ణశ్రీ, బాబు, సరిత, సునీత, మధులత పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత చదువులు పూర్తిచేసి గొప్ప స్థాయికి ఎదగాలని హెచ్ఎం వెల్లంకి నాగరాజు సూచించారు. సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మాట్లాడగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కమల్‌రాజ్

ఎర్రుపాలెం: ఈనెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కోరారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా కృషి చేయాలని సూచించారు. మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు మస్తాన్‌వలీ, కె.మల్లికార్జున్‌రెడ్డి, ఎస్.కృష్ణారావు, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరావు, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

ఇంటర్‌లో ఉత్తమ మార్కులతో ప్రతిభ

సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలతో పాటు సంక్షేమ శాఖ గురుకులాల్లో ఇంటర్ చదివిన విద్యార్థినీ, విద్యార్థులు సత్తా చాటారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి పలువురి మన్ననలు అందుకున్నారు.



మణిసంపన్న



డి.మానస



జి.హరిణి

››› **వైరా:** వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థి ఎస్.మణి సంపన్న హెచ్ఈసీలో 500 మార్కులకు 491, సెకండియర్ బైపీసీలో మౌనిక 951, టి.మానస 900, ఎంపీసీలో టి.సోమశేఖర్ 913, ఎస్కే ఫజుల్లా 905, బి.గ్రీష్మ 900 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి తెలిపారు. అలాగే, గురుకుల బాలికల కళాశాలద్వితీయ బైపీసీలో డి.మానస 991, బి.గౌతమి 983, ఎంపీసీలో ఎస్.భవిత 989, ఏ.స్వాతి 987 సాధించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం నుంచి జి.హరిణి 939, ఫస్టియర్‌లో ఎస్.శివనాగేశ్వరి 450 మార్కులు సాధించింది. కాగా, విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

››› **మధిర:** ఇంటర్ ఫలితాల్లో కృష్ణాపురం జ్యోతిబాపూలే బీసీ గురుకులం(బోనకల్) విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. మొదటి సంవత్సరంలో చరణ్ 468, సాయి 467, త్రివిక్రమ్, వేణు 466, ద్వితీయ సంవత్సరంలో మహేష్ 988, లక్ష్మణ్ 987 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ సుష్మ అభినందించారు.



జి.సంధ్య

››› **సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్‌లో 61శాతం, జూనియర్ ఇంటర్‌లో 52 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీలో జి.సంధ్య, బి.కీర్తన 932, బైపీసీలో సీహెచ్.శ్రావ్య 945 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. అలాగే, సత్తుపల్లి ప్రభుత్వ(ఎస్‌బీఎస్) జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్.సాయిప్రసన్నకుమార్ ఎంపీసీలో 976, పార్థు 761, వి.యశ్వంత్‌కృష్ణ 734, హెచ్ఈసీలో బి.ఆదిశేషు 850 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు అభినందించారు.



మహేష్

››› **ఏన్కూరు:** ఏన్కూరు గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుంచి తీర్థం వెంకట ఆంజనేయ శర్మ 468, హృతిక్‌కుమార్ 467, జి.కల్యాణ్ 466, సెకండియర్ ఎంపీసీలో సున్నం మహేష్ 995, కె.రోహిత్ 993, జి.వెంకటేష్ 988, బైపీసీలో కె.గోవర్ధన్ 988, కె.సిద్ధార్థ 987, బైపీసీ ఫస్టియర్‌లో డి.రాఘవేంద్ర ఎస్.హరీష్ 429 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



కె.హర్షశ్రీ



వి.దీక్షిత



ఎం.హేమలత

››› **చింతకాని:** మండలంలోని లచ్చగూడెం కేజీబీవీలో ఎంపీసీ నుంచి కె.హర్ష శ్రీ 982, బైపీసీలో ఎం.హేమలత 963, ఫస్టియర్ ఎంపీసీలో ఆర్.నాగకోటేశ్వరి 462, బైపీసీలో బి.హారిక 437 మార్కులు సాధించారని ఎంఈఓ రామారావు, కేజీబీవీ ఎస్ఓ కాంతకుమారి తెలిపారు. నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో వి.దీక్షిత 982, బైపీసీలో పి.సింధు 935, ఎల్ఎం అండ్ డీటీలో బి.భవ్య 950 మార్కులు సాధించారు.



కిన్నెర వాసుదేవ్

››› **కల్లూరు:** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కిన్నెర వివేక్ వాసుదేవ్ 989, మాలోత్ భవాని 898, బైపీసీలో కోట సుజాత 878, మేరుగు నవీన్ 838, హెచ్ఈసీలో కన్నా ఉపేందర్ 964, సీఈసీలో ధర్మసోత్ అఖిల 668 మార్కులు సాదించారని ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, అధ్యాపకులు తెలిపారు.



స్పందన

››› **పెనుబల్లి :** పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపీసీలో వర్దెబోయిన మోహన్ ప్రియ 971, ఎంపీసీలో సొంగ స్పందన 950, అడవిమల్లెల బాలికల రెసిడెన్షియల్ కళాశాల ఫస్టియర్ ఎంపీసీలో ఇ.పావని 452, ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి.లేఖన 954, ఎంపీసీలో పి.రోహిత 948, సీఈసీలో ఇ.లక్ష్మీప్రసన్న 958 మార్కులు సాధించారు.



దివ్యశ్రీ



జి.దివ్యశ్రీ

››› **కారేపల్లి:** కారేపల్లి మోడల్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కోయల దివ్యశ్రీ 984, బైపీసీలో కె.కావ్య 933, సీఈసీలో పి.అశ్విని 955 మార్కులు సాధించగా, మైనార్టీ బాలికల గురుకులం సెకండియర్ ఎంపీసీలో షేక్ షైనూషబేగం 981, ఎస్‌కే.రసూల్‌బీ 964, బైపీసీలో జి దివ్యశ్రీ 987, బి.సుకన్య 974 మార్కులు సాధించారు. అలాగే, కేజీబీవీ ఎంపీసీలో మారబోయిన అంజలి 916, బైపీసీలో భూక్యా అఖిల 941 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి పొట్ట విక్రమ్ ఎంపీసీలో 929, ఒకేషనల్ విభాగంలో బి.చారు 920 మార్కులు, కార్తీక్ 861 మార్కులు సాదించగా, కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రేమ్‌కుమార్, శైలజ, ఝాన్సీసౌజన్య, విజయకుమారి, అభినందించారు.



బి.భార్గవి



బి.లేఖన

››› **వైరారూరల్:** మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం నుంచి సెకండియర్ ఎంపీసీలో బి.భార్గవి 985, వి.భవిత 950, జె.సౌందర్య 938, బైపీసీలో బి.లేఖన 984, ఎస్.ప్రశాంతి 959, బి.మహి 957 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 65 మందికి గాను 53 మంది ఉత్తీర్ణత సాధించారు.



నివేదితారెడ్డి



కల్యాణిరెడ్డి

››› **ఎర్రుపాలెం:** బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం బైపీసీలో అయిలూరి సౌమ్య నివేదితారెడ్డి 956, ఎంపీసీలో యరమల భూషిత్‌రెడ్డి 951, సీఈసీలో పి.అఖిల 905 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో 64మందికి 42మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో సెకండ్ ఇయర్‌లో 47 మందికి 45 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ ఎంపీసీలో జంగా కల్యాణరెడ్డి 930 మార్కులు సాధించింది. అలాగే, గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 96 శాతం ఉత్తీర్ణత నమోదైంది.



రిజ్వానాకు స్వీట్ తినిపిస్తున్న అధ్యాపకులు



పూజిత

››› **ముదిగొండ:** ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ నుంచి సయ్యద్ రిజ్వానా 944, కరిశ మేఘన 909, ఉసికల వైష్ణవి 906, బైపీసీలో పెరుమాళ్ల పల్లి నాగశ్రీ 922 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు. మొదటి సంవత్సరంలో 104మందికి గాను 41మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే, న్యూలక్ష్మీపురం కేజీబీవీ నుంచి సెకండియర్ ఎంపీసీలో శిల్ప 914, నాగశిరీష 895, బైపీసీలో పూజిత 956, నాగమానస 935 మార్కులు సాధించారని ఎస్ఓ ఇందిర తెలిపారు. ఇక ఫస్టియర్‌లో 86.2శాతం ఉత్తీర్ణత నమోదైందని వెల్లడించారు.



పి.అభిరామ్



వి.లిఖిత

››› **బోనకల్:** బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ బైపీసీలో పి.అభిరామ్ 936, ఎంపీసీలో వి.లిఖిత 929 మార్కులు సాదించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ నుంచి ఎస్.భార్గవ్ 439 మార్కులు, ఎస్ఏ.ఆఫ్రిద్ 419 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ నళినీశ్రీ తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

వైరా: వైరాలోని మధు విద్యాలయం 48వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత అట్లూరి వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడారు. విద్యార్థులను అన్నిరంగాల్లో తీర్చిదిద్దేలా కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా బోధిస్తున్నామని తెలిపారు. అనంతరం బాలబాలికలకు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, విద్యాసంస్థల బాధ్యులు మల్లెంపాటి ప్రసాద్, మల్లెంపాటి రామారావు, నర్మద, ప్రిన్సిపాళ్లు ఎన్.రాంబాబు, డీ.వీ.ఆర్.చారితో పాటు రాజేంద్రప్రసాద్, కాటేపల్లి సౌజన్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చింతకాని: మండలంలోని రాఘవాపురం, కొదుమూరుల్లో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మంగళవారం పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో దొబ్బల నాగమ్మ, పాలకుర్తి శ్రీవర్ధన, వడ్డె నాగ సాయి అర్చన, బల్లి కమల, నవ్య చికిత్స కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ.1.71 లక్షల విలువైన చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కొండపర్తి గోవిందరావు, మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, పెంట్యాల అప్పారావు, కొల్లి సీతయ్య, గోవిందరావు, అబ్బూరి మహేష్, కొల్లి రవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కారేపల్లి: మండలంలోని రంగురాళ్ల బోడు ప్రాథమిక పాఠశాలలో 12ఏళ్ల పాటు విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయుడు వాంకుడోతు మంగీలాల్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు మంగళవారం సన్మానించి సేవలను కొనియాడారు. ఎంఈఓ జయరాజు, హెచ్ఎం వేణు మాధవ్, ఉపాధ్యాయులు శంకర్, లక్ష్మణ్, కె.బాలాజీ, జి.లక్ష్మి, అచ్చమ్మ, స్వరూప, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్తంగా

డెయిరీతో మహిళల ఆర్థికాభివృద్ధి

చింతకాని: ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టులో సభ్యులైన మహిళలు పాడి గేదెల పెంపకం, పాల అమ్మకం ద్వారా ఆదాయం సాధిస్తూ ఆర్థికంగా ఎదగాలని డెయిరీ జిల్లా ప్రత్యేకాధికారి లక్ష్మణ్‌రావు సూచించారు. చింతకానిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన మహిళలకు జూన్ మొదటి వారంలో రెండేసి పాడి గేదెలు ఇప్పిస్తామన్నారు. రూ.లక్షకు రూ.80 వేల సబ్సిడీ పోగా రూ.20 వేలను సభ్యులు చెల్లించాలని తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంజీ, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు అనురాధ, భాస్కర్, కిలారు మనోహర్‌బాబు, యండపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనాలు

ఎర్రుపాలెం: భూసార పరీక్షలతో అనేక ప్రయోజనాలు ఉన్నందున, రైతులు విధిగా తమ భూముల్లో మట్టి పరీక్ష చేయించాలని మధిర ఏడీఏ విజయచంద్ర సూచించారు. మండలంలోని రాజులదేవరపాడులో వ్యవసాయ శాఖ, డిజిటల్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యాన భూసార పరీక్షలు నిర్వహించాక ఆయన రైతులకు సూచనలు చేశారు. మధిర మార్కెట్ చైర్మన్ బండారు నర్సింహారావు, ఏఓ సాయిశివ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఏఈఓలు గోపి, శ్రీకాంత్, సింధూర్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న వెంకటేష్

సత్తుపల్లి: సత్తుపల్లి ఎన్టీఆర్.నగర్‌కు చెందిన దాసరి రోశయ్య, చుక్కమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉండగా కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. అయితే, వీరికి పిల్లల పోషణ భారంగా మారిందని ఎన్టీఆర్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయుడు కంభపాటి వెంకటేష్ సోషల్ మీడియాలో తెలపటంతో ఎన్ఆర్ఐ గాదె ప్రభాకర్‌రెడ్డి తక్షణ సాయంగా మంగళవారం రూ.5వేలు అందించారు. అంతేకాక బియ్యం, ఇతర సామగ్రి సమకూర్చారు.

గ్రాడ్యుయేషన్ డే..



గ్రాడ్యుయేషన్ డేలో కరస్పాండెంట్, విద్యార్థులు

మధిర: మధిరలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీ ప్రైమరీ పూర్తిచేసిన విద్యార్థులు ఆపై తరగతులకు వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి.అంజన్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చందు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ఏన్కూరు: క్షయ వ్యాధిని అంతమొందించడానికి ప్రతీ గ్రామంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సూపర్‌వైజర్ వై.సురేష్ తెలిపారు. తల్లాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాములు నేతృత్వాన మండలంలోని మేడేపల్లిలో మంగళవారం పరీక్షలు నిర్వహించాక వ్యాధి నిర్ధారణ, చికిత్సపై సురేష్, డాక్టర్ రాములు అవగాహన కల్పించారు. ఉద్యోగులు పుష్పరాణి, స్వాతి, నిర్మల, లవకుమారి, సామ్రాజ్యం, సుజాత పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

కొణిజర్ల: మండలంలోని కొండవనమాలలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని నిర్వహణ కమిటీ బాధ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి ఈ ఆలయాన్ని నిర్మించారు. కాగా, బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ తదితరులు హాజరుకానుండగా, మంగళవారం సాయంత్రం స్థానికులు జల బిందెలతో పూజలు నిర్వహించారు.

ముందస్తు బడిబాట..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎన్టీఆర్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందించడమే కాక మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కంభంపాటి వెంకటేష్, లాల్ అహ్మద్, నర్సింహ, విజయ, శేషుకుమార్ పాల్గొన్నారు.

ప్రైవేట్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ఎంఈఓ, కరస్పాండెంట్

››› **తల్లాడ:** తల్లాడలోని కేఎస్ఎం జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.పూజిత 993, ఎండీ.రజిమున్ బేగం 991, కె.శరణ్య 990 , బైపీసీలో ఎం.జ్యోతి 942, కె.ఏంజెల్ 925 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి.ప్రణవి 465, జి.శిరీష 459, టి.రేవతి, జే.హన్సిక 458, బైపీసీలో టి.నీలిమ 431, సీఈసీలో ఎస్.కే.రిజ్వానా 432 మార్కులు సాధించారు. ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం ఏ.రమేష్, కేఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఏఓ శశాంక్ అభినందించారు. కాగా, రెడ్డిగూడెంలోని క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థి ఏ.పల్లవి 981, సీఈసీలో ఎస్.కే.సమీరా 965, ఎంపీసీలో ఇ.అఖిల 970, ఎంపీహెచ్‌డబ్ల్యూలో వైష్ణవి 983 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ థామస్, శ్రీకాంత్ అభినందించారు.



కె.ఆశ్విత



కృష్ణకౌశిక్‌రెడ్డి

››› **సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి శాంతినికేతన్ కళాశాల విద్యార్థులు డి. శ్రీవిద్య పల్లవి ఎంపీసీలో 466, సీహెచ్.మానస 465 మార్కులు సాధించగాప్రిన్సిపాల్ ఎం.మమంద్రారెడ్డి, కరస్పాండెంట్ దొడ్డా శ్రీనివాసరెడ్డి అభినందించారు. అలాగే, శ్రీవాణి కళాశాల నుంచి ఎంపీసీలో కె.అశ్విత 994, ఆర్.రమ్యశ్రీ 993, పి.గీతశ్రీమాధురి 992 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ పాల ప్రవీణ్‌రెడ్డి, యాజమాన్యం అభినందించారు. ఇంకా విద్యాభారతి కళాశాలకు చెందిన డి.కృష్ణకౌశిక్‌రెడ్డి ఎంపీసీలో 994, బైపీసీలో కె.గిరిజన నివేదిత 992 మార్కులు సాధించి ప్రిన్సిపాల్ జీ.వి.లింగారెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ అభినందనలు అందుకున్నారు. శ్రీగాయత్రి కళాశాల విద్యార్థి ఎంపీసీలో అనుమోలు కార్తీక్ 994, షేక్ సమీరా 994 మార్కులు సాధించారని కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్‌రావు, డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సుబ్బారావు తెలిపారు. శ్రీనారాయణ కళాశాలకు చెందిన సీహెచ్.ఆకాష్ ఎంపీసీలో 994, పి.రత్నశేఖర్ ఎంఈసీలో 924 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ ఎస్‌సీహెచ్.రామకృష్ణమాచార్యులు అభినందించారు.



జోష్ణవ్ కుమార్

››› **మధిర:** మధిర టీచర్స్ కాలనీకి రామిశెట్టి జోష్ణవ్ కుమార్ సెకండియర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు 992 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించాడు. మొదటి సంవత్సరంలోనూ 466 మార్కులతో రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకు సాధించాడు. అలాగే, మధిరకు చెందిన ములకలపల్లి రేవంత్ మణి తేజ, చిన్నం సాత్విక 991, కొత్తపల్లి జస్వంత్ కుమార్ 990 మార్కులు సాధించారు. ఇక శ్రీనిధి కళాశాల విద్యార్థులు ఎంపీసీలో ఆర్.శృతి 989, బైపీసీ లో వి దివ్య 981 మార్కులు సాధించగా, విద్యాసంస్థల చైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూ, ప్రిన్సిపాల్ రమేష్ అభినందించారు. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మామిళ్లపల్లి వర్ష 982 మార్కులు సాధించింది.



విద్యార్థులతో యాజమాన్యం

››› **వైరా :** వైరాలోని మధు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో బి.శంతన్‌కుమార్ 460, తాతా సమత 435, తేజావత్ రమేష్ 429, బి.రమ్య 420, బి.హర్షిత్‌కుమార్ 416, వసంత మానస 413, బైపీసీలో కె.ప్రసన్న 386, బి.నవీన్‌కుమార్ 375, సెకండియర్‌లో వి.గోపి 954, ఎం.దివ్యశ్రీ 929, బైపీసీలో ఏ.కేతన 934, సీఈసీలో ఏ.సాయినితిన్ 952 మార్కులు సాధించగా కరస్పాండెంట్‌తో పాటు సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రం, ఉపాధ్యక్షుడు ఎం.ప్రసాద్, ప్రిన్సిపాళ్లు రాంబాబు, డీవీఆర్.చారి అభినందించారు.

››› **కల్లూరు:** కల్లూరులోని ప్రతిభ జూనియర్ కళాశాల నుంచి సెకండియర్ ఎంపీసీలో శిరసాని నవదీప్ 991,, పాలెం రమ్య స్ఫూర్తి 990, కత్తి మహేశ్వరి 984, బైపీసీలో గంగదేవుల వర్షిణి 986, సీఈసీలో కంచెపోగు గోపీచంద్ 845, మొదటి సంవత్సరం ఎంపీసీలో అనుమాల శ్రీకావ్య 456, బైపీసీలో దారా మార్టిన్ విద్యరాజ్ 421, సీఈసీలో పోతురాజు నిహారిక 475, మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ గుడిపూడి నాగేశ్వరరావు తెలిపారు. ప్రిన్సిపాల్‌తో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు, చైర్మన్ లక్కినేని ప్రసాద్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి 28న తహసీల్ ముట్టడి

కొణిజర్ల: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ డిమాండ్ పేర్కొన్నారు. ఈమేరకు మండలంలోని లక్ష్మీపురంలో సమస్యల గుర్తింపునకు మంగళవారం సర్వే చేశాక వారు మాట్లాడారు. అనేక మందికి ఫించన్లు రావడం లేదని గుర్తించినట్లు తెలిపారు. అలాగే, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్‌తో ఈనెల 28న తహసీల్‌ను ముట్టడిస్తామని పేర్కొన్నారు. నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోత్ హరిచంద్, వేలాద్రి వెంకటేశ్వర్లు, కనకయ్య, బాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలుచేయాలి



కొణిజర్ల : సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

కారేపల్లి: ప్రజాసమస్యలను పరిష్కరించడమే కాక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సింగరేణి తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించగా పార్టీ నాయకుడు భూక్యా వీరభద్రం మాట్లాడారు. తమ పార్టీ ఆధ్వర్యాన గ్రామాల్లో చేపట్టిన సర్వేలో అనేక సమస్యలు వెలుగుచూశాయని చెబుతూ తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు కె.నాగేశ్వరరావు, కె.నరేందర్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, దాసరి మల్లయ్య, అజ్మీర శోభన్, దేవప్రకాశ్, కేసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూములకు భరోసా కల్పించేందుకే 'భూ భారతి'

ముదిగొండ: రైతుల భూములకు భరోసా కల్పించేలా భూ భారతి చట్టం ఉపకరిస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తెలిపారు. ముదిగొండలో మంగళవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం, హక్కుల కల్పనకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ఈమేరకు సమస్యలు ఉన్న వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, రైతులు ఇకపై బ్యాంకు రుణాల కోసం వెళ్లినప్పుడు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన పని లేకుండా ఈ చట్టంలోని రికార్డుల ఆధారంగా మంజూరు చేస్తారని తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్డీసీ ఎం.రాజేశ్వరీ, తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డీఆర్వో పద్మశ్రీ

పర్యావరణ పరిరక్షణే కీలకం



చింతకాని : ధరిత్రి దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



వైరా రూరల్ : అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చింతకాని: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని.. అప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎంఈఓ సలవాది రామారావు తెలిపారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రొద్దుటూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పుట్టిన రోజున ఒక మొక్క నాటేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. హెచ్ఎం దేవరకొండ సైదులు, ఉపాధ్యాయులు డి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

వైరారూరల్: ప్లాస్టిక్ వినియోగంతో ఎదురయ్యే అనర్థాలను వివరిస్తూ అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు వైరా మండలం వల్లాపురంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు, స్థానిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనగా ప్లాస్టిక్ నివారణ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థినులు నేహ, భవాని, సలోని, అక్షిత తదితరులు పాల్గొన్నారు.